క్లుప్తంగా

అటవీ పట్టాలకు రుణాలు ఇవ్వాలి



కాటారం: అటవీ హక్కుల పట్టాలకు పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు సూదుల శంకర్ డిమాండ్ చేశారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలను మండల కేంద్రంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల పత్రాలకు బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వడం లేదన్నారు. గిరిజన రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తూ పెట్టుబడి లేక భూములను తాకట్టు పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. పోడు రైతులపై ప్రభుత్వం వివక్ష వీడాలని, రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఆగస్టు 9న మండల కేంద్రంలో నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, సభ్యులు మేకల రాజు, శ్రీను, మద్దుకూరి శ్రీను, శరత్, విజయ్, వినోద్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల తనిఖీ

మొగుళ్లపల్లి : మండలంలోని పర్లపల్లి, ఇప్పలపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ ఆమోదిత ప్రైవేట్ పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి వేల్పుల ప్రభాకర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అకాడమిక్ నివేదికలను, అడ్మిషన్ రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు అన్ని ప్రభుత్వ నిబంధన మేరకు నిర్వహించాలన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠశాలలు విధిగా నడుచుకోవాలని సూచించారు. విద్యార్థులకు విద్య బోధనతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై శాఖాపరమైన చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేస్తామని హెచ్చరించారు. సీసీఓ వేణు ఉన్నారు.

పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

మల్హర్: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని డీఎల్పీఓ వీరభద్రం అన్నారు. గురువారం మండలంలోని అన్సాన్‌పల్లి పంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా డ్రెయినేజీలో మురుగునీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. గ్రామంలో పేరుక పోయిన చెత్త చెదారాన్ని తొలగించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. తాగునీటిలో బ్లీచింగ్ పౌడర్ వేయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

టేకుమట్ల: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన మండలంలోని ఆశిరెడ్డిపల్లిలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని బోర్నపల్లికి చెందిన కొమ్మనవేని ఓదెలు, కొండ ప్రకాశ్‌లు వ్యక్తిగత పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చి తిరిగి బోర్నపల్లికి వెళ్తున్న క్రమంలో ఆశిరెడ్డిపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై నుంచి పడిపోగా తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. కాగా 108కి సమాచారం అందించి చికిత్స నిమిత్తం చిట్యాల సివిల్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

పరీక్షలు వాయిదా వేయాలి



భూపాలపల్లి అర్బన్: త్వరలో జరగనున్న గ్రూప్–2, 3 పరీక్షలను నెల రోజులు వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ కోరారు. గురువారం జిల్లాకేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రూప్ పరీక్షలను వాయిదా వేయాలని నిరుద్యోగులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నిరుద్యోగులతో చర్చించి సరైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ పరీక్షలు ఈనెల 18 నుంచి ఆగస్టు 5 వరకు ప్రభుత్వ నిర్వహిస్తుందని.. డీఎస్సీ రాసే వారిలో గ్రూప్–2, గ్రూప్–3 అభ్యర్థులు ఉన్నట్లు తెలిపారు. గతంలో పేపర్ లీకేజీలు, టీజీపీఎస్సీ తప్పిదాల వలన రాష్ట్రంలో నిరుద్యోగులు చాలా కాలాన్ని నష్టపోయారన్నారు. ఈ నోటిఫికేషన్‌లోనైనా ప్రభుత్వ కొలువులు సాధించాలనుకుంటున్నారని.. ప్రిపరేషన్ కోసం సమయం సరిపోయేలా లేదన్నారు. డీఎస్సీ సిలబస్, గ్రూప్స్ సిలబస్ వేర్వేరుగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఈ సున్నితమైన అంశంపై అభ్యర్థులతో చర్చించి సానుకూలంగా పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, స్వామి పాల్గొన్నారు.

రైతులను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే



చిట్యాల: రైతు వేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



భూపాలపల్లి రూరల్ : సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, రైతులు

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల/మొగుళ్లపల్లి/టేకుమట్ల/రేగొండ : రైతులకు రుణమాఫీ చేసి అదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, రేగొండ మండల కేంద్రాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఆగస్టు 15లోపు విడతల వారిగా రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతుల మన్ననలను పొందుతామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు మాయ మాటలు చెప్పి మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. మండలాల్లో ఎవరికి ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకరావాలని కోరారు. కార్యక్రమంలో



మహాముత్తారం: సీఎం, మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గాజర్ల అశోక్(ఐతు), జిల్లా మహిళ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మాజీ జెడ్పీటీసీ ఓరం సమ్మయ్య, జిల్లా, మండల నాయకులు దొడ్డి కిష్టయ్య, రాయకొంరు, ఎండీ.రాజ్‌మహ్మద్, భాస్కర్, సర్వ శరత్, శ్రీనివాస్, లక్ష్మన్, మొగిలి, నర్సింహారాములు పాల్గొన్నారు.

రంగాపురం నుంచి మొగుళ్లపల్లి రైతు వేదిక వరకు నాయకులు, రైతులు ర్యాలీ తీశారు. కార్యక్రమంలో అధికారులు, అన్ని గ్రామాల కాంగ్రెస్ ముఖ్య నేతలు, రైతులు ఉన్నారు. టేకుమట్లలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మాజీ జెడ్పీటీసీలు పులి తిరుపతి రెడ్డి , సమ్మయ్య, జిల్లా, మండల నాయకులు రవీందర్, కృష్ణారెడ్డి, రాజమౌళి, వీరేశం, రాజయ్య, భూమిరెడ్డి, కుమార్, నరేష్, మహేందర్, కిరణ్ పాల్గొన్నారు.రేగొండలో జరిగిన కార్యక్రమంలో కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని స్థానిక బస్టాండ్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి డి.శ్రీధర్‌బాబుల చిత్రపటాలకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా మైనార్టీ కార్యదర్శి జానీ, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రాజబాపు, పాల్గొన్నారు. కాటారం మండల కేంద్రంలోని రైతువేదికలో రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి,



కాటారం: రుణమాఫీ సంబురాల్లో పాల్గొన్న శ్రీనుబాబు



కాళేశ్వరం: సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ, ఎలుబాక సుజాత, పాల్గొన్నారు.

సింగరేణి ప్రైవేటీకరణను నిలిపేయాలి

భూపాలపల్లి అర్బన్: సింగరేణి ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ, సీపీఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ఎదుట నిర్వహించిన ఆందోళన కార్యక్రమానికి భూపాలపల్లి ఏరియాకు చెందిన ఏఐటీయూసీ నాయకులు తరలివెళ్లినట్లు యూనియన్ బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేశ్ తెలిపారు. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి నిరసన కార్యక్రమాలు, జీఎం కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు నిర్వహించి చలో హైదరాబాద్ నిర్వహించడం జరిగిందని రమేశ్ తెలిపారు. ఆందోళన చేస్తున్న క్రమంలో హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మొగుళ్లపల్లి: హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గులాంనబీ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలో, బజార్లలో, షాపుల్లో, లోడింగ్ అన్‌లోడింగ్ పనులు చేస్తున్న హమాలీ వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎల్లారెడ్డిపల్లిలో ఏఐటీయూసీ గ్రామ కార్యదర్శిగా గోనె రాజు, సహాయ కార్యదర్శిగా గొడిశాల రవి, ప్రధాన కార్యదర్శిగా వరికోలు చంద్రమౌళి, కోశాధికారిగా మొర్రి కుమార్‌లను ఎన్నుకున్నారు. హమాలీ కార్మికులు ఎస్.రమేశ్, రాజయ్య, రాములు, అశోక్, ఎంజీవులు, రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

భూపాలపల్లి అర్బన్ : మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన రేగళ్ల ప్రమోద్ కుటుంబ సభ్యులకు జిల్లా కేంద్రానికి చెందిన సంఘమిత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు గుర్రపు రవీందర్ తెలిపారు. పట్టణంలోని సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాలలో బీకాం సీఏ ఫైనలియర్ చదువుతున్న ప్రమోద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం సంఘమిత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో రేగళ్ల ప్రమోద్ తల్లిదండ్రులు రవి–లతలను, కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల కుటుంబాలకు ఆర్థికసాయాన్ని అందించడానికి ట్రస్ట్‌ను ఏ ర్పాటు చేయడం జరిగిందన్నారు. వారి వెంట సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ ఎలుగూరి హరికృష్ణ, లెక్చరర్లు మొగిలి, రాజేష్‌కుమార్, రాజు, నరేందర్, సురేశ్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

పలిమెల : దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగీ జ్వరాల బారిన పడకుండా ప్రజలు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండల పరిషత్, అస్పిరేషన్ బ్లాక్, సంపూర్ణత అభియాన్, నీతిఅయోగ్ టీం సభ్యుల ఆధ్వర్యంలో నీలంపల్లి, అయుష్మాన్ ఆరోగ్యమందిర్ పరిధిలోని బూర్గుగూడెంలో ఉచిత ఆరోగ్య వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు అసంక్రమిత వ్యాధులు, అధిక రక్తపోటు, షుగర్ వ్యాధులను గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో పాడుబడ్డ వస్తువులు కుండలు, కూలర్లు, ప్లాస్టిక్ డబ్బాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. సంపూర్ణత అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా 12 వారాల లోపు గర్భిణీల నమోదు, 30 ఏళ్లపైబడిన వారంద



గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రికీ బీపీ, డయాబెటీస్ స్క్రీనింగ్ పరీక్షలను ఈ మూడు నెలల కాలంలో పూర్తి చేయాలని వైద్యులకు సూచించారు. వారంలో కనీసం మంగళవారం , శుక్రవారం రెండు రోజులు డ్రై డే పాటించాలన్నారు. కార్యక్రమంలో పలిమెల ఆరోగ్య ఉపకేంద్రం ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ రఘురాం, మాజీ ఎంపీపీ కుర్సం బుచ్చక్క, ఎంపీఓ ప్రకాష్‌రెడ్డి, అస్పిరేషనల్ బ్లాక్ ఇన్‌చార్జ్ ప్రశాంత్‌కుమార్, ఏఎన్ఎం లావణ్య, ఆశ కార్యకర్త శ్రీలత, పంచాయతీ కార్యదర్శి మదన్, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి అర్బన్: గోదావరిఖని ఏరియాలోని ఓపెన్‌కాస్ట్–2 ప్రాజెక్ట్‌లో జరిగిన ప్రమాదానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఐఎన్‌టీయూసీ బ్రాంచీ ఉపాధ్యక్షుడు జోగు బుచ్చయ్య డిమాండ్ చేశారు. ఏరియాలోని యూనియన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓసీ–2లో జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై మైనింగ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సేఫ్టీ ఆఫీసర్, మేనేజర్లు పని స్థలాలను పరిశీలించిన రికార్డులను బయటకి తీయాలని డిమాండ్ చేశారు. రక్షణ లేకపోవడం వలన ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిసినా.. రక్షణ అధికారు



సమావేశంలో మాట్లాడుతున్న బుచ్చయ్య

లు పని స్థలాలను పరిశీలించకుండానే కార్మికులను పంపిస్తూ వారి ప్రాణాలను పోగొడుతున్నట్లు తెలిపారు. ప్రమాదాలకు కారకులైన ఏ అధికారినీ అరెస్టు చేయకపోవడం వలనే ఇలాంటి ఘటనలు కొనసాగుతున్నట్లు తెలిపారు. తుతూ మంత్రంగా విచారణ చేపడుతూ చర్యలు తీసుకోకుండా యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు మండ సంపత్, వేణు, సంపత్‌రావు పాల్గొన్నారు.

గడ్చిరోలి ఎన్‌కౌంటర్ మృతులు వీరే..

కాళేశ్వరం: మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు బుధవారం మృతిచెందిన విషయం తెలిసిందే. గురువారం గడ్చిరోలి జిల్లా పోలీసులు మృతుల వివరాల వెల్లడించారు. ఈనెల 28 జూలై నుంచి ఆగస్టు 3 వరకు నిర్వహించనున్న మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో విధ్వంసక కార్యకలాపాలు సృష్టించడానికి సిద్ధమైన మావోయిస్టులను గడ్చిరోలి పోలీసులు గట్టిదెబ్బ తీశారు. కోర్చి–తిఫాగడ్ – చత్‌గావ్‌-కసన్‌సూర్ ఉమ్మడి ఎల్ఓఎస్ సభ్యులు వంన్డోలి గ్రామంలోని ఛత్తీస్‌గఢ్ సరిహద్దు సమీపంలోని అటవీ ప్రాంతంలో విడిది చేసినట్లు బుధవారం విశ్వసనీయ సమాచారం అందింది. డీవైఎస్పీ (ఆపరేషన్స్) విశాల్ నాగర్‌గోజే నేతృత్వంలోని మావోయిస్టు వ్యతిరేఖ సీ–60 స్క్వాడ్‌లోని ఏడు బృందాలు కూంబింగ్ ఆపరేషన్ చేస్తుండగా, మావోయిస్టులు తారసపడి విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. వీరికి సీ–60 బృందాలు ఎదురుకాల్పులు జరిపారు. చివరకు పోలీసుల ఒత్తిడిని తట్టుకోక మావోయిస్టులు దట్టమైన అడవిలోకి పారిపోయారు. ఘటనస్థలంలో మావోయిస్టులు ఏడుగురు పురుషులు, ఐదుగురు మహిళలు ఉన్నారు.

మృతులు.. వారి తలలపై ఉన్న రివార్డ్స్..

చాట్గాన్, కసనసూర్ దళ డీవీసీఎం యోగేష్ దావ్ సింగ్ తులవి అలియాస్ నరేంద్ర అలియాస్ నిరింగ్సే (ఇతనిపై రూ.16 లక్షల రివార్డు), కోర్చి–టిఫాగడ్ దళ డీవీసీఎం విశాల్ కుల్లె ఆత్రం అలియాస్ లక్ష్మణ్ అలియాస్ సరదు (రూ.16 లక్షలు), కోర్చి–టిఫాగడ్ దళ డీవీసీఎం ప్రమోద్ లాల్సే కచ్లామి అలియాస్ దల్పత్, (రూ.16 లక్షలు), చాట్గాన్, కసనసూర్ డిప్యూటీ కమాండర్ మహారు ధోబి గవాడే (రూ.6లక్షలు), కోర్చి టిఫాగడ్ – చాటగావ్ దళానికి చెందిన అనిల్ దేవ్‌సే దర్రో అలియాస్ దేవదేవరి (రూ.6లక్షలు), విజ్జు (రూ.6లక్షలు), సరిత



ఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్న తుపాకులు, ఇతర సామగ్రి

జార పర్సా అలియాస్ మీనా అలియాస్ రమే (రూ.6లక్షలు), రాజుమంగాసింగ్ (రూ.6లక్షలు), రోజా (రూ.2లక్షలు), సాగర్ (రూ.2లక్షలు), చంద పోడ్యాము (రూ.2లక్షలు), సీతా హవాకే (రూ.2లక్షలు) వారి తలలపై ఉందని పోలీసులు వివరించారు. మొత్తం రూ. 86లక్షల రివార్డులు ఉన్నట్లు తెలిపారు. ఈ ఎదురుకాల్పుల మృతులతో కోర్చి–తిఫాగడ్, చట్గావ్–కసన్సూర్ ఎల్ఓఎస్‌కు పెద్దదెబ్బ తగిలింది. దాదాపుగా ఉత్తర గడ్చిరోలి మొత్తం సాయుధ మావోయిస్టులు తుడిచిపెట్టుకుపోయారని పోలీసులు తెలిపారు. మృతిచెందిన మావోయిస్టులపై అనేక నేరాలు నమోదై ఉన్నాయి. వారివద్ద 7 ఆటోమేటిక్ ఆయుధాలు, 3 ఏకే 47, 2 ఇన్సాస్ రైఫిల్స్ , 1 కార్బైన్, 1 ఎస్ఎల్ఆర్, 11 ఫైర్ ఆయుధాలు,మావోయిస్టు సాహిత్యం, పేలుడు పదార్థాలు, డిటోనేటర్లు, బీజీఎల్‌లు, వస్తువులు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎదురుకాల్పుల్లో సీ–60కి చెందిన పీఎస్ఐ సతీష్ పాటిల్, ఇద్దరు సీ–60 సిబ్బంది శంకర్ పాటావి, వివేక్ షింగోల్‌లకు బుల్లెట్ గాయాలయ్యాయి. ఆపరేషన్ మధ్యలో ఉన్న వెంటనే హెలికాప్టర్ సహాయంతో అక్కడి నుంచి నాగ్‌పూర్ ఆస్పత్రికి తరలించారు. ఐజీ సందీప్ పాటిల్, గడ్చిరోలి డీఐజీ అంకిత్ గోయల్‌లు వెల్లడించారు. వారి వెంట గడ్చిరోలి ఎస్పీ నీలోత్పాల్, ఇతర పోలీసులు యతీష్ దేశ్‌ముఖ్, కుమార్ చింతా, ఎం. రమేష్‌లు ఉన్నారు.

వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

భూపాలపల్లి రూరల్ : విద్యుత్ వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాలకు దూరంగా ఉండాలని జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్సూర్ నాయక్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. భూపాలపల్లి సర్కిల్ పరిధిలో వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

- బట్టలు ఆరవేసే జీఐ దండెం వైర్ల పై నుంచి విద్యుత్ వైర్లు వెళ్లడం వలన వైర్లలో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడంతో దండెములకు విద్యుత్ సరఫరా అయి షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.
- అలాగే ఇంటి ముందు రేకులకు విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని ఆ వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.
- తరుచూ విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలుగుతుందని ఇవి ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపంతో విద్యుత్ వినియోగదారుల గృహాల్లోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం, నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు సిప్‌బోర్డు, మోటార్ స్టార్టర్‌ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడంతో ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయన్నారు.
- విద్యుత్ ప్రమాదాల నివారణకు అనుసరించ వలసిన సూచనలు :
- ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, పంపుసెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వ్‌లు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతుంటాయి. పంపుసెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జీఐ. పైపులు, ఫుట్ వాల్వ్‌లు తాకడం అత్యంత ప్రమాదకరం.
- పశువులను మేతకు తీసుకువెళ్లినప్పుడు కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు దగ్గరికి వెళ్లకుండా కాపరులు జాగ్రత్త వహించాలని కోరారు . వర్షాకాలంలో తడిగా స్తంభాలు ఉండటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.
- ఇంటి వైరింగ్‌కు సరైన ఎర్తింగ్ చేయడంతో పాటు నాణ్యమైన ప్లగ్గులు, సెల్‌ఫోన్ చార్జర్లను ఉపయోగించాలని తెలిపారు.
- వ్యవసాయ పంపుసెట్లకు ఫేజ్ కన్వర్టర్ వాడుట నిషేధం. మోటారు, పంపుసెట్లకు ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే సొంతంగా సరిచేద్దామని ప్రయత్నిస్తే ప్రాణనష్టం, నష్టం జరగవచ్చని మోటారు రిపేరు తెలిసిన వారిచేతనే రిపేర్లు చేయించాలన్నారు. విద్యుత్ సమస్యలు ఉంటే సమీప విద్యుత్ శాఖాధికారులను సంప్రదించాలన్నారు.

ఐటీఐలో దరఖాస్తుకు గడువు పెంపు

కాటారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశం కోసం రెండో విడతలో భాగంగా అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణకు గడువు పెంచినట్లు ప్రిన్సిపాల్ భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. కోపా, డ్రాఫ్ట్స్‌మన్ సివిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ ట్రేడ్స్‌లో సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 21 వరకు రూ.100 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేప్పుడు పదో తరగతి సర్టిఫికెట్‌లో ఉన్నట్లుగా వివరాలు పొందుపర్చాలని, పాస్‌పోర్టు సైజ్‌ఫొటో మాత్రమే అప్‌లోడ్ చేయాలని, ఫోన్ నంబర్, మెయిల్ ఐడీ, ఆధార్‌కార్డు నంబర్ పేర్కొవాలని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి

● మాజీ ఎంపీ సీతారాంనాయక్

భూపాలపల్లి రూరల్: పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డుమెంబర్ నుంచి జెడ్పీ చైర్‌పర్సన్ వరకు అన్నీ బీజేపీ ఖాతాలో పడేందుకు కృషిచేయాలని మాజీ ఎంపీ సీతారాంనాయక్ అన్నారు. పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిశిధర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాంనాయక్‌తో పాటు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నిశిధర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీతారాంనాయక్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి.. ఏడు నెలలు గడు



మాట్లాడుతున్న మాజీ ఎంపీ సీతారాంనాయక్

స్తున్నా ఏ ఒక్క హామీ నేరవేర్చలేదని విమర్శించారు. హామీల అమలుకోసం నిరుద్యోగులు, మహిళలు, రైతుల పక్షాన బీజేపీ పోరాడుతుందని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను కార్యకర్తలు ఇంటింటికీ తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కృషిచేయాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి, వెల్లంపల్లి పాపన్న, కన్నం యుగేందర్, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, జన్ను మొగిలి, బట్టు రవి, లింగంపల్లి ప్రసాద్‌రావు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లో చేర్చాలి

చిట్యాల: ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏలో చేర్చాలని కోరుతూ గురువారం తహసీల్ కార్యాలయంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పుట్ట మొగిలి ఆధ్వర్యంలో తహసీల్దార్ ఖాజా మోహినుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ముదిరాజ్‌లకు ప్రభుత్వం ఇచ్చిన అభయహస్తం హామీలను అమలుపర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జోరుక సదయ్య, మండల నాయకులు బొల్లా రాజేందర్, రాజమొగిలి తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: ముదిరాజ్‌లను బీసీ 'ఏ' లో చేర్చాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు దాసరి రాజయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం తహసీల్ కార్యాలయంలో ముదిరాజ్‌లు తహసీల్దార్ విజయలక్ష్మీకి వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు జోరుక సదయ్య, బొండ్ల చిరంజీవి, ఊటిపెల్లి సమ్మయ్య, బుక్కయ్య, నర్సయ్య, శ్రీను, తుమ్మల నాగరాజు పాల్గొన్నారు.



చిట్యాల : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

పాముకాటుతో మహిళ మృతి




పద్మ (ఫైల్)

కాటారం: పాము కాటుతో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని జాదా రావుపేటలో గురువారం చోటుచేసుకొంది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన నీలారపు పద్మ (50) ఇంట్లో నిద్రిస్తుండగా మంగళవారం అకస్మాత్తుగా కట్లపాము ఇంట్లోకి ప్రవేశించి కాటు వేసింది. తల్లి రాజక్క గమనించి స్థానికుల సహాయంతో చికిత్స నిమిత్తం భూపాలపల్లి ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు వరంగల్ ఎంజీఎంకు తరలించగా గురువారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలి భర్త శంకర్ పదేళ్ల కిందట మృతి చెందాడు. ముగ్గురు కూతుర్లకు ఉండగా వారికి వివాహం జరిగింది. పద్మ తల్లి రాజక్కతో కలిసి ఉంటుంది.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

టేకుమట్ల: గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎస్సై గివికారి ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం ద్వారా నేడు యువత ప్రమాదంలో ఉందని అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి చెడు మార్గాలకు పోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఏఎస్సై అమరేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారమవుతుందని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్సై సంధ్యారాణి తెలిపారు. సింగరేణి హైస్కూల్‌లో విద్యార్థులకు గురువారం డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలపై అవగహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎస్సై సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలు గుర్తుపెట్టుకుని క్రమశిక్షణతో చదువుకుంటూ మంచిపేరు తీసుకురావాలన్నారు.



టేకుమట్ల : మాట్లాడుతున్న ఎస్సై ప్రసాద్

'డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలి'

కాళేశ్వరం: విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని స్థానిక ఎస్సై చక్రపాణి అన్నారు. కాళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు డ్రగ్స్, మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. లెసెన్స్ లేకుండా వాహనాలు నడుపద్దన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అన్నపూర్ణ, ఉపాధ్యాయుడు రాజేందర్, పోలీసులు పాల్గొన్నారు.